బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నర్సింహాగౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మక్తల్, ఆగస్టు 26: వారం రోజుల కింద ట మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాగౌడ్ కుమారుడు అమృత్‌గౌడ్ విహారయాత్రకు వెళ్లి తమిళనాడులో రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాగితాలకే పరిమితమైన రుణమాఫీ

- ఎంపీ డీకే అరుణ

మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ

మక్తల్, ఆగస్టు 26: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రూ.2లక్షల రుణమాఫీ కాగితాలకే పరిమితమైందని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం మక్తల్ అర్బన్ పట్టణాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి నివాసంలో ఎంపీ విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినమాట ప్రకారంగా ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీలో కొర్రీలు పెడుతూ రైతులను దగా చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. మక్తల్ చెరువులో ఒండుమట్టి వేలాదిగా టిప్పర్లతో తరలిస్తున్నా.. అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రూ.కోట్ల ప్రజాధనం చేతులు మారుతూ చెరువు మట్టి అంతా ఇటుక బట్టీలకు తరలిస్తుంటే ఇక్కడున్న ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మక్తల్ ప్రాంతం నుంచి అక్రమంగా నడుస్తున్నటువంటి ఇసుక, ఒండుమట్టి మాఫియాలను వెంటనే అరికట్టి చెరువును కాపాడాల్సిన బాధ్యత ఎమ్మెల్యే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి మక్తల్ నియోజకవర్గంలో భీమాలో ముంపునకు గురైన సంగెంబండ, నేరడగం, ఉజ్జల్లితోపాటు మిగతా గ్రామాల్లో ఉన్నటువంటి ఆర్ఆర్ సెంటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి నిర్వాసితులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మక్తల్ డిగ్రీ కళాశాలలో కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కొండయ్య, కర్నె స్వామి, సోమశేఖర్ గౌడ్, బలరాం రెడ్డి, నర్సింహారెడ్డి, నాగప్ప, మల్లికార్జున్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రసన్న పాల్గొన్నారు.

తాత ఆశయసాధనకు కృషి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడ, ఆగస్టు 26: తాత చిట్టెం నర్సిరెడ్డి ప్రజాసంక్షేమానికి కృషిచేశారని.. ఆయన ఆశయ సాధనలో భాగంగా నారాయణపేట ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పేర్కొన్నారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నర్సిరెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని విగ్రహం, ఘాట్ వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్టెం అభిజిత్‌రెడ్డి, సదాశివరెడ్డి, సూర్యమోహన్, నరహరి, రహమాన్‌ఖాన్, సుధాకర్, లక్ష్మయ్యగౌడ్, రాఘవేందర్‌గౌడ్, బాలరాజు, వీరన్న, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, ఆగస్టు 26: మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతిని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, టీపీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్‌రెడ్డి పట్టణంలోని నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో పట్టణాధ్యక్షుడు సలీం, మండలాధ్యక్షుడు శివారెడ్డి, కౌన్సిలర్ మహేశ్, సీనియర్ నాయకులు హన్మంతు, మనోహర్‌గౌడ్, సుధాకర్, చంద్రకాంత్ ఉన్నారు.

రంగనాయకస్వామి ఆలయాభివృద్ధికి కృషి

జడ్చర్ల, ఆగస్టు 26: జడ్చర్ల లోని పెద్దగుట్టపై వెలిసిన రంగనాయకస్వామి ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సోమవారం రంగనాయకస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రాంరెడ్డి, సభ్యులు శాలువాలు, పూలమాలతో సన్మానించారు. గుట్టపై ఎమ్మెల్యే తిరుగుతూ ఆలయ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అశోక్‌యాద్, వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు కుమ్మరిరాజు, రమేశ్, వంశీ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Devarkadra Villageకి చెందిన B. Ramesh S/o B. Savaranna, aged 42 years, Occ: Coolie, R/o H.No.4-52, Gandhinagar, Devarkadra Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెద్దాల్ట ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of house No.13-54/7/5/1 extent 120 Sq.yards, RCC roof plinth area 502.85 Sq.fts., situated at Devarkadra Village & Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 3ft sheri & House of Gadyagudem Raju, **West:** GP Road, **North:** 3ft sheri & basement of Gadwal Venkatesh, **South:** 3ft sheri & Basement of Nattali Narsimha.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

జయకృష్ణా ముకుందా.. మురారీ

- ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
- ఆలయాల్లో డోలారోహణ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు

మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన శోభాయాత్రలో చిన్నారుల కోలాటం

పాలమూరు, ఆగస్టు 26: కృష్ణాష్టమి వేడుకలను మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని పద్మావతీకాలనీ శ్రీకృష్ణుడి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, విశేషపూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో భక్తులు బారులుదీరారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి శోభాయాత్ర నిర్వహించారు. రాంమందిరం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు భక్తిభజనలు, కోలాటాల మధ్య వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చిన్ని శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, ఆగస్టు 26: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో యాదవసంఘం మండలాధ్యక్షుడు యాదయ్యాదవ్, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, ఆగస్టు 26: మండల కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ కాన్వెంట్ స్కూల్, కొత్తపల్లి, పగిడిమర్రి అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్ ఇందిర పాల్గొన్నారు. మండలకేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన పాలుట్లను పగులగొట్టారు.

మూసాపేట మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 26: అడ్డాకుల కందూరు, రాచాల, పొన్నకల్, గుడిబండతోపాటు మూసాపేట మండల కేంద్రం, వేముల, కొమిరెడ్డిపల్లి, జానంపేట, పోల్కంపల్లి తదితర గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల యాదవ సంఘం ఆధ్వర్యంలోఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అడ్డాకులలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మద్దూర్ మండలంలో..

మద్దూర్(కొత్తపల్లి), ఆగస్టు 26: మండల కేంద్రంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ర్యాలీ తీశారు. అనంతరం పాత బస్టాండ్ చౌరస్తాలో ఉట్టికొట్టారు.

మరికల్ మండలంలో..

మరికల్, ఆగస్టు 26: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని హన్‌మాన్‌వాడ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పాలుట్లు కొట్టారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఊరేగింపు నిర్వహించారు. పల్లకీసేవ, పాలుట్ల కార్యక్రమం నిర్వహించారు.

ధన్వాడ మండలంలో..

జడ్చర్ల సరస్వతి శిశుమందిర్‌లో చిన్నారుల వేషధారణలు

నవాబ్‌పేటలో జెండా ఎగురవేస్తున్న యాదవ నాయకులు

ఊట్కూర్: కొత్తపల్లి అంగన్‌వాడీలో శ్రీకృష్ణుడు, గోపికలు

ధన్వాడ, ఆగస్టు 26: మండలంలోని కిష్టాపూర్, మందిపల్లితండాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సాయిలు, గోపాల్, కర్రెప్ప పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్,ఆగస్టు 26: మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అమిస్తాపూర్, పోతులమడుగు, కొత్తమొల్గర, వెల్కిచర్ల, మద్దిగట్ల, తాటికొండలోనూ నిర్వహించారు.

శోభాయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మరికల్‌లో ఉట్లు కొడుతున్న యువకులు

మద్దూర్: ఉట్టి కొడుతున్న భాష్యం స్కూల్ విద్యార్థులు

అడ్డాకులలో యాదవ సంఘం సభ్యుల ఊరేగింపు

తాగునీటి అవసరాలకు బోరు డ్రిల్లింగ్

మహ్మదాబాద్, ఆగస్టు 26: మండలంలోని శేక్‌పల్లి, మంగంపేట్ తండాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో గ్రామస్తులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో రెండు బోర్లు వేయించారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నారాయణ, ఎస్టీసెల్ జాయింట్ సెక్రటరీ సునీల్ కుమార్ తెలిపారు. రెండు గ్రామాల తాగునీటి సమస్యలు తీరడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ శాంతిరంగ్యానాయక్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు, మోసిన్ ఆలీ, ముకుందం, మోతీరాం, గోపాల్ నాయక్, నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

మరికల్, ఆగస్టు 26: అనారోగ్యంలో బాధపడుతున్న బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కరాచారిని సోమవారం పేట నియోజకవర్గం ఇన్‌చార్జి రగంత్‌పాండురెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశ్, శ్రీరాం, వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.

వృద్ధురాలి పుస్తెలు చోరీ

ధన్వాడ, ఆగస్టు 26: మండలంలోని కంసాన్‌పల్లిలో సోమవారం ఉదయం 11గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వృద్ధురాలు గజ్జి భీమమ్మ కంట్లో కారం చల్లి ఆరతులం బంగారు పుస్తెల కొలువులు చోరీ చేశాడు. ఘటనపై గజ్జి భీమమ్మ కుమారుడు చంద్రయ్య సోమవారం ధన్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ధన్వాడ పోలీసులు తెలిపారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

నారాయణపేట, ఆగస్టు 26: వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఏఎస్సై ఆంజనేయులు సూచించారు. సోమవారం పట్టణంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలీంలు ఉపయోగించరాదని, తొందరపాటుతో వాహనాలు నడపరాదన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

ఆర్యసమాజ్‌ది పోరాట చరిత్ర

ఊట్కూర్, ఆగస్టు 26: స్వతంత్ర్య పోరాటంలో ఆర్యసమాజ్ కీలకంగా వ్యవహరించిందని, ఆర్యసమాజ్‌కు చెందిన ఎంతో మంది ప్రాణాలను సైతం కోల్పోయారని అఖిల భారతీయ ఆర్య ప్రతినిధి విఠల్‌రావు ఆర్య అన్నారు. సోమవారం స్థానిక ఆర్యసమాజ్‌లో త్రిదివసీయ శ్రావణ గాయత్రి యజ్ఞం ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లలను ఆర్యులుగా తీర్చిదిద్దాలని, వేదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కల్యాణవేదిక, కాంపౌండ్‌ను ప్రారంభించారు. అనంతరం యజ్ఞబ్రహ్మ ప్రియ దత్త శాస్త్రి ప్రజలకు ఉపదేశం చేశారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రధాన్ కనకప్ప ఆర్య పాల్గొన్నారు.

బస్సుసౌకర్యం కల్పించాలి



ఎమ్మెల్యే శ్రీహరికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

మక్తల్, ఆగస్టు 26: మక్తల్ మున్సిపాలిటీలోని కొత్తగార్లపల్లి నుంచి మక్తల్‌కు రావడానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ.. విద్యార్థులు సోమవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామం నుంచి మక్తల్‌కు రావడానికి రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో పాఠశాల, కళాశాలకు సమయానికి చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందిస్తూ పాఠశాల సమయాలకు బస్సు నడిపించే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

శాంతిభద్రతలను అదుపులోఉంచాలి

- మండపాల వద్ద పటిష్ట పోలీసు నిఘా, బందోబస్తు
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి
- గణేశ్ ఉత్సవాలు, సైబర్‌క్రైమ్‌పై సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి, అదనపు ఎస్పీ రాములు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 26: పోలీసు సిబ్బంది, అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి శాంతిభద్రతలను అదుపులో ఉంచాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ రాములుతో కలిసి డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారులతో వినాయక ఉత్సవాలు, సైబర్‌క్రైమ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వినాయక మండపాల వద్ద పటిష్ట పోలీసు నిఘా, బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిగ్రామంలో శాంతికమిటీ సమావేశాలు నిర్వహించి మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు, రక్షణ చర్యలపై నిర్వాహకులకు వివరించాలన్నారు. మండపాల్లో విగ్రహాల ప్రతిష్ఠ, నవరాత్రులు, నిమజ్జనం వరకు నిఘా పెంచాలన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన కల్పించాలి

అమాయకులైన ప్రజలకు మాయమాటలు చెప్పి సైబర్ నేరగాళ్లు రకరకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని.. వాటిని నియంత్రించేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సెల్‌ఫోన్ చోరీకి గురైన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో లాగిన్ అయ్యి తమ వివరాలు పొందుపర్చాలన్నారు. అలా చేస్తే పోయిన మొబైల్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవని గుర్తించాలని ప్రజలకు సూచించారు. ఈ విషయాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. డయల్ 100, ఇతర ఫిర్యాదులపై క్షణాల్లో స్పందించాలని సూచించారు. కార్యక్రమాల్లో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సైబర్‌క్రైమ్ డీఎస్పీ సుదర్శన్, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 26: క్రీడల్లో గెలుపోటములు సహజమని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్రీడామైదానంలో రెండురోజులపాటు నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి అండర్-16 బాల, బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీ సోమవారం ముగిసింది. కార్యక్రమానికి మున్సిపల్‌చైర్మన్, డీఎస్పీ హాజరై పోటీలను తిలకించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, గెలుపోటములు సమభావనతో అదరిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు సానుకూల ఫలితాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ జాకీర్, ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్, మనోహర్‌రెడ్డి, ఇలీయాజ్, ఖలీల్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు

హోరాహోరీగా ముగిసిన టోర్నీ

జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో సోమవారం రాష్ట్రస్థాయి అండర్ -16 బాస్కెట్ బాల్ టోర్నీ హోరాహోరీగా ముగిసింది. రెండు రోజుల పాటు నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఔట్‌డోర్, ఇండోర్ గేమ్‌కు వివిధ జిల్లాల నుంచి 17 జట్లు, 500మంది బాల, బాలికలు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ ఫలితాలను పరిశీలించగా.. బాలుర విభాగంలో హైదరాబాద్ జట్టు 58-52తేడాతో వికారాబాద్‌పై, బాలికల విభాగంలో మేడ్చెల్ మల్కాజ్‌గిరి జట్టు 58-56తేడాతో వికారాబాద్‌పై గెలుపొందాయి.

విద్యాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు

పీయూలో ఉట్లు కొడుతున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 25: పాలమూరు విశ్వవిద్యాలయంతోపాటు జిల్లాలోని వివిధ విద్యాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పీయూలో ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పాఠశాలల్లో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు. వేషధారణలో పాల్గొన్నవారికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు బహుమతులు అందజేశారు. శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్ కృష్ణాష్టమి, శ్రీకృష్ణుడి జన్మరహస్యం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి, పీపీటీ ఇన్‌ఛార్జి సునీత, ప్రైమరీ ఇన్‌ఛార్జి ప్రియ, సీ-బ్యాచ్ ఇన్‌ఛార్జి నౌసీద్ తబస్సుమ్, డీన్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలి

జడ్చర్ల, ఆగస్టు 26: జడ్చర్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని నల్లకుంట ఎఫ్‌టీఎల్‌ను సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ.. వెంటనే నల్లకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 26: జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతిచెందినట్లు రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఘటనా స్థలంలో లభించిన ఆధారాల ప్రకారం.. సుమారు 25-30ఏండ్ల వ్యక్తి 5.6అడుగుల ఎత్తు, నీలిరంగు తెలుపు గీతల చొక్కా, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి ఎడపై ఎడమవైపున పచ్చబొట్టు పావని అనే పేరు ఉంది.

మృతదేహాన్ని జిల్లా దవాఖాన మార్చురీలో భద్రపర్చామని సంబంధీకులు ఎవరైనా ఉంటే రైల్వే ఎస్సై నెంబర్ 871265 8597ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 26: పట్టణంలోని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని పద్మావతీ కాలనీ, మైత్రీనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. శ్రీకృష్ణ టెంపుల్‌కు వెళ్లేదారిలో గోతులు వెంటనే పూడ్చాలని సంబంధిత అధికారులను పురమాయించారు. కార్యక్రమాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

మిడ్జిల్/బాలానగర్, ఆగస్టు 26: మండలంలోని వాడ్యాల్, మున్ననూర్, చిల్వేర్, కొత్తూర్ తదితర గ్రామాల్లో సోమవారం పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. పోషమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు. కాడెద్దుల తో అలయ చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

హేమాజీపూర్‌లో..

బాలానగర్, ఆగస్టు 26: మండలంలోని హేమాజీపూర్‌లో సోమవారం బోనాల పండుగ నిర్వహించారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలు చేసిన మహిళలు, యువతులు గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. బోనాలతో సాయంత్రం ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు చేరుకుని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

విద్యార్థి అదృశ్యం

మక్తల్, ఆగస్టు 26: పట్టణంలోని కేశవనగర్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థి గణేశ్ ఆచూకీ లభించడంలేదని తల్లి అరుణమ్మ, తాత కార్యంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రోజూమాదిరిగానే విద్యార్థి శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లి, రాలేదన్నారు. ఆచూకీ తెలిసినవారు 9542552401, 6303 976310, 9542429940 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

ఊట్కూర్‌లో యువకుడు..

ఊట